## అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన ఉండాలి

-చేవెళ్ల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కిషన్

**చేవెళ్ల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

అగ్నిప్రమాదాలపై ప్రజలు అవగాహన కల్గి ఉండాలని, ప్రమాదాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని చేవెళ్ల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కిషన్ అన్నారు. సోమవారం చేవెళ్ల ఏసిపి కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను చేవెళ్ల ఫైర్ అధికారి రవీందర్‌రెడ్డితో కలిసి విడుదలచేశారు. ఈసందర్భంగా చేవెళ్ల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కిషన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను ఫణంగాపెట్టిన సిబ్బందిని గుర్తుచేసుకుంటూ ఏప్రిల్ 14-20వ తేదీవరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. అగ్నిప్రమాదాలనివారణ కోసం ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్, ఆసుపత్రి, ఇండస్ట్రీస్, జనసంచారంగలప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలప్రాణాలను కాపాడేందుకు తమప్రాణాలనుసైతం లెక్కచేయకుండా సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## భూభారతి ప్రారంభోత్సవాన్ని వీక్షించిన నేతలు..

**షాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

ధరణి పోర్టల్ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి లాంచింగ్ కార్యక్రమాన్ని షాబాద్ రైతువేదికలో కాంగ్రెస్ నేతలు వ్యవసాయశాఖ అధికారులు వీక్షి ంచారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకువచ్చిందన్నారు. హైదరాబాదులోని శిల్పకళా వేదికలో సిఎం రేవంత్‌రెడ్డి భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభపరిణామన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశం, షాబాద్ మాజీ ఎంపిటిసి అశోక్, సోలిపేట్ మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, నాయకులు రావులగుప్ప, ఖాజామియా, సుభాన్‌రెడ్డి, రాఘవేందర్, జంగయ్య, నర్సిలు, బోకుల లింగం, శ్రీనివాస్‌గౌడ్, నర్సిలు, శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భారతరాజ్యాంగంతోనే ఎస్సీవర్గీకరణ సాధ్యమైంది

-ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



అంబేద్కర్‌విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు

**పూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిర్మించిన భారతరాజ్యాంగంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మెల్యే, వికారాబాద్‌జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం పూడూరు మండలకేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్, బిజెపిలు ఎస్సీల వర్గీకరణను ఏమాత్ర పట్టించుకోలేదని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పుమేరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానంచేసి రాష్ట్రంలో అమలుపరచడం గర్వించదగ్గ విషయమన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడకూడా ఎస్సీవర్గీకరణను అమలు చేసేందుకు ముందుకు రావడంలేదని విమర్శించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, పట్లోళ్ల రఘునాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు సురేందర్, పిఎసిఎస్ మాజీచైర్మన్ పి.నర్సింహ్మారెడ్డి, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, జె.రాములు, తాజుద్దీన్, అజీం పటేల్, శ్రీనివాస్‌గుప్త, రమేష్, పలుగ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ



అంబేద్కర్ జయంతి ర్యాలీలో పాల్గొన్న పలువురు నాయకులు

**చౌడాపూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

చౌడాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వజయంతి సందర్భంగా చౌడాపూర్, మందిపాల్ గ్రామాలలో బైక్‌ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలలువేసి, ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగనిర్మాణంలో కీలకపాత్ర పోషించారని, ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్‌కుమార్, బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, తెలంగాణరాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి మందిపాల్ వెంకట్, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్, బిజెపిపార్టీ అధ్యక్షులు బి.శీను, చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్, మాజీ పిఆర్‌టియు అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ బిజెపిపార్టీ అధ్యక్షులు బందయ్య, గ్రామకమిటీ ప్రభు, చౌడాపూర్ మండల అంబేద్కర్ సంఘాల ప్రధానకార్యదర్శి కుమార్, గ్రామకమిటీ ఉపాధ్యక్షులు భరత్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు యాదయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య, మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య, బాల కిష్టయ్య, మందిపాల్ అధ్యక్షులు శివకుమార్, మొగులయ్య, చెన్నయ్య, రాములు, శ్రీకాంత్, వివిధసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ప్రారంభోత్సవ కార్యక్రమం



భూభారతి ప్రారంభోత్సవాన్ని వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా వీక్షించిన రైతులు, అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

రాష్ట్రప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతిని 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ప్రారంభించిన కార్యక్రమాన్ని జిల్లాకు చెందిన రైతులు రైతువేదికల ద్వారా వీక్షించి తిలకించటం జరిగింది. సోమవారం మేడ్చల్ జిల్లాలోని ఐదు మండలాల్లో రైతువేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్‌లో భూభారతి చట్ట ప్రారంభ కార్యక్రమాన్ని ఆయా మండలాల రైతులు, సంబంధిత అధికారులు ఎడిఎ,ఎఒలు,ఎఇఒలు వీక్షించి తిలకించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ పేర్కొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

**షాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు నిరసనగా జరిగిన ట్యాంక్‌బండ్‌పై కాంగ్రెస్‌పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లానుంచి అశ్వాక్ అలి ఆధ్వర్యంలో భారీఎత్తున మైనార్టీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింల వారసత్వ వక్ఫ్ భూములను నాశనం చేయడానికి చట్టం తెచ్చారని ముస్లింలకు వ్యతిరేకంగా మోడీ వక్ఫ్ చట్టం తెచ్చారని దీనివల్ల ముస్లింలకు తీవ్ర ఆర్థికనష్టం జరుగుతుందన్నారు. ముస్లింలపైన మోడీ వివక్ష మాని మరోసారి ఆలోచించి బిల్లుని విరమించాలన్నారు. ఈకార్యక్రమంలో చెవెళ్ల, రాజేంద్రనగర్, లింగంపల్లి, మహేశ్వరం జిల్లాలోని ఇతర నియోజకవర్గాల నుంచి మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున నిరసనలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

-కొనసాగుతున్న సమ్మె..నిరసన కార్యక్రమాలు

**శామీర్‌పేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ వర్కర్లు గత ఐదునెలలనుంచి వేతనాలు ఇవ్వటంలేదని సమ్మెలో కొనసాగుతూ సోమవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలియజేసి ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని వేడుకున్నారు. శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం అనంతరం గ్రామపంచాయతీ వర్కర్లు, సిఐటియు నాయకులు పాల్గొని నిరసనలు తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. వివిధ గ్రామపంచాయతీల కార్మికులు వేతనాలు అందక సమ్మె బాటలో ఉంటూ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో మండల సిఐటియు నాయకులు ఎం. కిష్టప్ప, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు, సిబ్బంది పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొని నిరసనలు తెలియజేశారు.

# రాజ్యాంగ ప్రదాత భారతరత్న డాక్టర్ భీంరావు అంబేద్కర్

-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

రాజ్యాంగప్రదాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు భారతరత్న డాక్టర్ భీంరావు అంబేద్కర్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం డా. బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డిలతో కలిసి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, మహానీయులు ఇచ్చిన స్ఫూర్తితో భవిష్యత్తుసమాజానికి సామాజిక బాధ్యత, సమాజస్ఫూర్తితో ముందుకుసాగాలన్నారు. రాజ్యాంగమే ఈదేశానికి, ప్రజలకు రక్ష అని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిమీద ఉందని పేర్కొన్నారు. అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈదేశ ప్రజల జీవనరేఖ. దళిత, బడుగు బలహీనవర్గాలజీవితాలకు వెలుగునిచ్చినసూర్యుడు అని కొనియాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక నక్షత్రం, ఎందుకంటే నక్షత్రం స్వయం ప్రకాశితం. తా ను వెలుగుతూ..తన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలకు వెలుగులు పంచుతుందని అన్నారు. దేశంలో అట్టడుగు వర్గాలు విద్య, ఉద్యోగాలలో తమ వాటా ను పొందుతూ, రాజకీయ రంగాలలో కీలకమైన పదవులలో ఉంటున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ కల్పించిన రిజర్వేష న్లు మాత్రమేనని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే తాను ఈరోజు రాష్ట్రంలో అత్యున్నతపదవి అయిన శాసనసభసభాపతి అయ్యా నని అన్నారు. భారత దేశంలో ఉన్న భిన్నత్వం ప్రపంచంలో ఏ దేశంలో లేదని, భిన్నకులాలు, విభిన్నభాషలు, భిన్నజాతులు, భిన్నమతాలు భిన్నసంస్కృతులు ఉండడం వల్ల మనరాజ్యాంగం రాయడానికి 2సంవత్సరాల 11నెలల 18రోజులు పట్టిందని, అతివిలువైన మనరాజ్యాంగాన్ని కమిటీ చైర్మన్ డా.బిఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశంలోని ప్రతిపౌరుడికి సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా సమానమైన అవకాశాలు కల్పించిం దని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సంక్షేమ కార్యక్రమాల అమలు అందరికీ అందాలి. అప్పుడే అంబేద్కర్ కన్నకలలు నెరవేరుతాయని ఆయన అన్నారు. జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లా డుతూ, మహానీయుల ఆశయాల ు ఆదర్శంగా తీసుకొని సమాజసేవలోముందుండాలని, విభిన్నప్రాంతాలు, భాషలు కలగలిసి జీవిస్తున్న దేశంలో కులాలకు, మతాలకు అతీతంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్పమేధావి డా.బిఆర్ అంబేద్కర్ అని కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, డిసిసిబి డైరెక్టర్ కిషన్‌నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, ఎస్సిడిడబ్ల్యూఓ మల్లేశం, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, పెద్ది అంజి, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రదపటేల్, దళితసంఘాల నాయకులు భీమయ్య, శంకర్, పెండ్యాల అనంతయ్య, పి.ఆనంద్, అశోక్, కృష్ణయ్య, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రూపశిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్

-రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి

-అధికారికంగా ఘనంగా నిర్వహించిన జయంతి వేడుకలు



వేడుకలలో పాల్గొన్న ప్రభుత్వ ఛీఫ్‌విప్ పి.మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

రాజ్యాంగాన్ని రూపొందించిన శిల్పి భారతరత్న, బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, దళితులు, గిరిజనులు, వెనకబడిన వారి శ్రేయస్సు కోసం కృషి చేసిన మహానీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లాలోని అల్వాల్ వెంకటాపూర్‌లో జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను జిల్లా స్థాయిలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి పి.మహేందర్‌రెడ్డి ఘననివాళులు అర్పించారు. ఆయనతోపాటు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్‌పర్సన్ వెన్నెల, మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డిలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్‌జయంతి సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఛీఫ్‌విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, వెనకబడిన కులాల వారికి హక్కులుకల్పించి సార్వభౌమాధికారాన్ని దక్కించేందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించిన మహానీయులు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటుచేసుకోవటం కాదని, ఆయన అందించిన రాజ్యాంగంలోని అంశాలనుపాటిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. యావత్ భారతదేశం ఆయన అందించిన సేవలను స్మరించుకుంటుందన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని రిజర్వేషన్ల ద్వారా సమాజంలో సమానత్వం కోసం పాటుపడ్డారన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ కులమత నిర్మూలన గావించి సమసమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారని అన్నారు. ఈ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. రిజర్వేషన్ల వల్ల ఎంతోమంది ఆర్థికంగా ఉన్నతస్థానాల్లో ఉన్నారని, ఎంతో మంది నాయకులు ఎదిగారని ఆమె గుర్తుచేశారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సమసమాజ నిర్మాణం కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాజ్యాంగంలోని అంశాలను అమలు జరిగేలా అధికారులు చూడాలని అన్నారు. జిల్లా స్థాయిలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో నిర్వహించటం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బిసిలకు అందించే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి లబ్ధి చేకూరేలా చూడాలని ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి సూచించారు. టిఎస్ఎస్ కళాకారులు అందించిన అంబేద్కర్ పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆ తరువాల మేడ్చల్ జిల్లా ఎస్సీఅభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి చేతులమీదుగా అందించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి, కార్పొరేటర్లు సవిత, అనిల్, జితేందర్‌నాథ్, శాంతిశ్రీనివాస్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, ఆర్డీఓ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్, ఎఎస్‌డబ్ల్యు పాండు, తహసీల్దార్ రాములు, కులసంఘాలనేతలు వెంకటేశ్వర్లు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడిన నేత అంబేద్కర్

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

భారతదేశ రాజ్యాంగ నిర్మాత, సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల నిర్ణేత, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పట్టణ ముఖ్యకూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, బక్కని నర్సింహులు నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్టడుగుస్థాయినుండి గొప్పనేతగా ఎదిగిన అంబేద్కర్ అందరికీ ఆదర్శమని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని, అన్నివర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సేవలు ఎనలేనివని అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం శ్రీరంగాపూర్ గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్‌చైర్మన్ బాబర్ అలీఖాన్, మాజీ జడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి, నాయకులు రఘునాయక్, కొంకళ్ల చెన్నయ్య, యాదయ్య యాదవ్, జమృద్‌ఖాన్, జాకారం చంద్రశేఖర, శివశంకర్‌గౌడ్, బాదేపల్లి సిద్ధార్థ, జాంగారి రవి, నాగి సాయిలు, సింగపాగ అనిల్, ఎర్రోళ్ల జగన్, టెలిఫోన్ వెంకటయ్య, లింగారం యాదయ్య, బుచ్చన్న, రామచందర్, బాలరాజ్‌గౌడ్, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, ఇబ్రహీం, దంగుశ్రీనివాస్‌యాదవ్, మదన్‌మోహన్ రెడ్డి, మంగులాల్‌నాయక్, అందె మోహన్, రాజేష్‌గౌడ్, గోద మాధవులుయాదవ్, ముబారక్‌ఖాన్, మేకల వెంకటేష్, మానపాటి ప్రదీప్‌కుమార్, తూంపల్లి రామచంద్రయ్య, చంద్రశేఖరప్ప, నాగమణి, అబ్దుల్ రబ్‌జామీ, మంగమధు, మంగఅశోక్, గడ్డం శ్రీనివాస్, కావలి జగన్, జాంగారి జంగయ్య, కావలి యాదయ్య, సయ్యద్ ఖదీర్, అర్జున్ లక్ష్మణ్, అందె శ్రీకాంత్, సీతారాం, బిఎస్పీనేత దొడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపిడిఓ



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపిడివో

**జిల్లేడు చౌదరిగూడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

జిల్లేడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపిడివో ప్రవీణ్‌కుమార్ సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు 500 ఎస్‌ఎఫ్‌టిలకు మించకుండా నిర్మించుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అందిస్తున్న ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మాణం పూర్తయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఎక్కువ ఖర్చులు పెట్టుకోవద్దని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవల చిరస్మరణీయం

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



అంబేద్కర్‌విగ్రహానికి నివాళులర్పిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

పీడిత వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల వండలకేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అయనవిగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అంటరానితంపై పోరాటం చేయడమే కాకుండా భారత రాజ్యాంగాన్ని అందించిన ఘనత అయనకే దక్కిందన్నారు. సమసమాజ నిర్మాణం కోసం ప్రతి క్షణం పరితపించిన అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి అంబేద్కర్ అడుగుజాడల్లో యువత నడుచుకోవాలన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అన్న నినాదంతో ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్‌చైర్మన్ రాములు, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకారసంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, సీనియర్‌నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, మంగలి బాల్‌రాజ్, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్, బండారు ఆగిరెడ్డి, సంఘంసభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలతో నేరుగా మమేకమైన ఎమ్మెల్యే

-లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భోజనం చేశారు. ప్రభుత్వ పథకాల సత్ఫాలితాలు నేరుగా ప్రజల్లో చూడడం గర్వకారణం. కొత్తూర్ మున్సిపాలిటీ 11వ వార్డు ఎస్సీ కాలనీలో స్థానిక లబ్ధిదారుడు గాలిగాని ఇస్తారీ ఇంటిలో సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతిధులతో కలిసి భోజనం చేశారు. ఇంటి వాతావరణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే.ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యం, ఇతరసామాజికభద్రతపథకాలపై కుటుంబసభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, దేవేందర్ ముదిరాజ్, జంగా నరసింహ, శివశంకర్‌గౌడ్, జనిగ జగన్, అంబటి ప్రభాకర్, సురేందర్, కృష్ణ, కుమారస్వామి, నరసింహ, సత్తయ్య, జగన్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, రాజశేఖర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, పార్టీనాయకులు ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి హత్య

**షాద్‌నగర్ రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామం సమీపంలోని ఎం.ఎస్.ఎన్ ఫార్మా కంపెనీ సమీపంలో ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసినట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. 25 నుంచి 30 సంవత్సరాల వయసు, 5 అడుగుల 5 అంగుళాల ఎత్తు గల గుర్తుతెలియని వ్యక్తిని ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి, కడుపులో పొడిచి హత్య చేసినట్లు సిఐ పేర్కొన్నారు. ఓవల్ ఆకారంలో ఉన్న ముఖం, గడ్డం, ఛాతీ ఎడమ వైపున ఒక దీర్ఘచతురస్ర రకం టాటూ, కుడిచేతిలో ఒక టాటూ (తెలుగులో జై బాలయ్య), ఎడమ చెవిపై ఒక నల్ల స్టడ్ వేర్, మెడపై ఒక లాకెట్ (ఒకవైపు వెంకటేశ్వర స్వామి, మరోవైపు అమ్మవారు) లాకెట్‌తో పసుపు రంగు, ఎరుపు రంగు దారం, నలుపు రంగు కార్గో ప్యాంటు, ముదురు నీలం రంగు పూర్తి చొక్కా, ఎరుపు రంగు కట్ డ్రాయర్, నలుపురంగు రౌండ్ నెక్ వైట్ టీషర్టు ధరించినట్లు సిఐ తెలిపారు.

## హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యేల పూజలు



**నందిగామ ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** నందిగామ మండలం బండోని గూడ హనుమాన్ దేవాలయంలో ఏడవ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్ రెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు. ఈవేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జె,రాజు, బియాదయ్య, జట్ట శ్రీశైలం,తిరుపతయ్య,పాండు,బికుమార్,రాజు,బిశ్రీశైలం, ఆంజనేయులు, పాండు, రత్నం, జై మల్లేష్, జనార్ధన్, శ్రీను, మచ్చేందర్ కుమార్,బండ మల్లేష్,మాణిక్యం, అశోక్ ,బండ శ్రీశైలం ,బండ నర్సింలు ఉన్నారు.

## యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడుకి నాయకుల పరామర్శ



**నందిగామ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త** : బకెట్ నీటిలో పడి పసి బాలుడు మృతి చెందడం బాధకరమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం నందిగామ మండలం చేగూరులో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటాచారి ఇంట్టిని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాస్టర్ అధ్యుత్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చేగూర్ లో వెంకటాచారి కుమారుడు మృతి చెందారన్న చేదు వార్త తన మనస్సును తీవ్రంగా కలిచి వేసిందన్నారు.అనంతరం మండలయూత్ కాంగ్రెస్‌అధ్యక్షుడిని,అతని కుటుంబ సభ్యులను ఓదార్చు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపిపిఎం శివశంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, చిందం నరసింహులు తదితరులున్నారు.

## యువతికి పుస్తె మెట్టెలు అందజేత



కుటుంబ సభ్యులకు పుస్తెమెట్టెలు అందజేస్తున్న కటకం వాసు,శ్వేత

**చౌడపూర్ ఏప్రిల్14 ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన సక్కిల్ల వెంకటయ్య, చెన్నమ్మల కోడల సిందూజకి ఈనెల 18వ తేదీన నిశ్చయమైంది.మందిపాల్ గ్రామ కాంగ్రెస యువనాయకులు సుగంశెట్టి మహేష్‌సహకారంతో,విషయం తెలుసుకున్న హైదరాబాద్ గాయత్రి నగర్, శివబిల్డర్స్ యజమాని కటకం వాసు, శ్వేత దంపతులు యువతిని వారి ఇంటికి పిలిపించి పుస్తె మెట్టెలు, చీర అందించారు.పేద కుటుంబాలకు చెందిన యువతులు, అవసరమున్న వారి వివాహానికిమావంతుసహకారం అందిస్తున్నామని వాసు దంపతుల తెలిపారు.మహేష్, నాగేందర్ యువతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

**ఘట్‌కేసర్,ఏప్రిల్14,ప్రభాతవార్త:** వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకుచలివేంద్రాలుదోహదంచేస్తాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గస భ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ నారపల్లి వాజ్‌పేయి చౌరస్తాలో టీం పీజే జగదీష్‌గౌడ్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.వేసవిలో వాహనదారులు, పాదచారులకు చలివేంద్రాలు దహార్తిని తీర్చేందుకు ఎంతగానో దోహదపడుత ాయనిఆయన అన్నారు.ఈసందర్భంగా నిర్వహకులు వైఎస్ఆర్‌నుశాలువాతోసన్మా నించారు.పోలగోని రాములుగౌడ్, మన్యం సత్యనారాయణ, హరినాథ్, ప్రవీణ్,బంటి,నరేందర్,కట్టరాజు,కుమార్, నవీన్, కొప్పులనర్సింగ్‌రావు, చందు,లక్ష్మణ్,అరుణ్,నరేందర్,శివ,వెంకన్న, జానకిరామ్, వికాస్,వెంకట్, సోను, నవీన్, ధనుష్,శివ,సంపత్,ప్రశాంత్, మహేశ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## ట్రస్మా కోశాధికారిగా మేడ్చల్ గిరిబాబు ఎన్నిక



గిరిబాబును సన్మానించిన సంఘం నేతలు

**మేడ్చల్,ఏప్రిల్14. ప్రభాతవార్త** : తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్‌పాఠశాలయాజమాన్యం సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా కోశాధికారిగా మేడ్చల్‌కు చెందిన గిరిబాబు ఎన్నికయ్యారు. ట్రస్మా జిల్లా నూతన కమిటీ నిశామీర్‌పేటలోజరిగినకార్యక్రమంలోఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అందులోజిల్లాఅధ్యక్షుడుగాశ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంజనేయులు ఎన్నిక కాగా కోశాధికారిగా గిరిబాబును ఎన్ను కున్నారు.ఈ సందర్భంగా గిరిబాబను మేడ్చల్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సంఘం నేతలు సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## అంబేద్కర్ ఆశయాలు సాధిద్దాం

### -పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** పరిగి పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి , అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటానికి, అణగారిన వర్గాలకు న్యాయం చేకూరాలంటే రాజ్యాంగం ద్వారానే సాధ్యమని అంబేద్కర్ సంకల్పించారని తెలిపారు..రిజర్వేషన్ల ద్వారాబడుగుబలహీన వర్గాలను, సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా, నిలబెట్టడానికి అవకాశం ఉండే విధంగా రాజ్యాంగం రూపకల్పన చేశారని, రిజర్వేషన్ల ఘనతబి.ఆర్ అంబేద్కర్ దేనని అన్నారు.. సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం, సమాజహితంకోసం పనిచేయాలన్నారు.. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంబిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, తెలంగాణలో అన్ని వర్గాలను ఆదుకోవాలనే లక్ష్యంతో దేశంలో మొట్ట మొదటిసారిగా ఎస్సీ వర్గీకరణను చేపట్టిందని,నేటినుండి అమలు పరిచిందని తెలిపారు. పేదవాడికి సన్న బియ్యం ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ బి అధ్యక్షులు పార్థసారథి పంతులు, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య,ఎంపీడీవో కరీం,మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, వైస్ చైర్మన్ అయ్యూబ్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, బాలకృష్ణ ప్రసాద్, మైపాల్,అక్బర్,సర్వర్ ప్రజాసంఘాలనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్‌కు ఘన నివాళులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న పీఏసిఏస్ చైర్మన్ జయకృష్ణ



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధికారులు

**కడ్తాల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
నవభారత రాజ్యాంగ నిర్మాత, దళిత జీవిత బాంధవుడు, సమిష్టి సాధనతో సాధించుకున్న స్వాతంత్ర్య భారతదేశాన్ని సరైన సుపరిపాలన జరుపుకునే దేశంగా రూపొందించడానికి తన జీవితాన్ని దార పోసిన బడుగు, బలహీన వర్గాలఆశాజ్యోతి డాక్టర్‌బాబాసాహెబ్‌అంబేద్కర్‌అని విద్యావేత్తలు అన్నారు. కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామంలో మాలమహానాడు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో,యువతీయువకులు, విద్యావేత్తలు అంబేద్కర్ చిత్ర పటానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.
ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత్త, సంఘ సంస్కర్త, స్వతంత్ర్య భారత దేశానికి రాజ్యాంగం ద్వారాదిశ, నిర్దేశం చేసిన రాజ్యాంగ శిల్పి, గొప్పమేధావి అని కొనియాడారు. అణగారిన వర్గాలకు, అంటరాని తనానికి, కుల వ్యవస్థ నిర్మూలన కోసం కృషి చేసిన వ్యక్తి అని, సమాజంలో ఉన్న ప్రతివ్యక్తి తన హక్కుల సాధన కోసం పోరాడే అవకాశం కల్పించిన మహాత్ముడని పేర్కొన్నారు.
ఆశయాలుఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడు అని బలంగా నమ్మి నేడు దేశ వ్యాప్తంగా నీరాజనాలు అందుకుంటున్న మరుపులేని మహనీయుడు అంబేద ్కర్ అని పేర్కొన్నారు. అనంతరంమక్తమాధారం గ్రామంలోమాలమహానాడు అంబ్కేర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీబైక్‌ర్యాలీ నిర్వహించి సంబురాలు నిర్వహించు కున్నారు. అదేవిధంగా అమనగల్లు మున్సిపాలిటిలో అంబేద్కర్ విగ్రహానికి విద్యార్థులు తలారి మదన్, నీరజ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్‌లో..**

**బొంరాస్‌పేట్,ఏప్రిల్14,ప్రభాతవార్త:** అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరూ కృషిచేయాలని మెట్లకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంచైర్మన్‌జయకృష్ణఅన్నారు.అంబేద్కర్135వ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్‌పార్టీఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయనముఖ్యతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, జ్ఞానం,



మేడ్చల్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నేతలు

సమానత్వం, స్వేచ్ఛకోసం తుదిశ్వాసవరకు పోరాడుతూ జీవితాన్నే అంకితం చేసిన గొప్పదార్శనికుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని కొని యాడారు. కాంగ్రెస్ ముఖ్యనాయకులు నర్సింలుగౌడ్, రామచంద్రా రెడ్డి, వెంకట్రాములు గౌడ్, ఆంజిల్‌రెడ్డి,ప్రకాశంగౌడ్,మండలఅభివృద్ధిఅధికారివెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్‌లో..**

**ఘట్‌కేసర్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** రాజ్యాంగనిర్మాత అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మాజీ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ పినపాటి ప్రసాద్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి209వ వారం నిత్యపూల కార్యక్రమం నిర్వహించారు.పిబిఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం. అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగినకార్యక్రమంలో డాక్టర్‌ప్రసాద్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరబావం పెపొందించ డానికి అంబేద్కర్‌ఎంతానోకృషిచేశారనిఆయన కొనియాడారు. ఈసందర్భంగా రాజ్యాంగపీఠికపైఅందరూప్రమాణంచేశారు.అంబేద్కర్ యువజన సంఘం (ఇడబ్ల్యుఎస్‌కాలనీ)బండారురాందాసుఅధ్యక్షులు బండారు రాందాసు, నాయకులు బాలయ్య, నర్సింగ్‌రావు, బాలాజీ,నర్సింగ్‌రావు, గంగిజగన్, రాజేశ్‌కుమార్,సుధాకర్,రత్నం,శ్రీరాములు,శ్రీరాములు,జగదీష్, మహిపాల్, ఆనంద్ పాల్గొన్నారు.

**తలకొండపల్లిలో..**

**తలకొండపల్లి ఏప్రిల్14 ప్రభాతవార్త:** తలకొండపల్లిమండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం నాడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వజయంతినిఘనంగా నిర్వహించారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహా, మాజీ సర్పంచ్ లలిత జ్యోతియులు పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని వెల్జల్ గ్రామంలో మాజీఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, పడకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డిలు అంబేద్కర్ విగ్రహానికిపూలమాలు వేసి నివాళులర్పించారు. వీరితో పాటు గట్టు ఇప్పలపల్లి గ్రామంలో డేవిడ్, మెదక్ పల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి, మాజీ సర్పంచ్ జగన్నాథం గౌడ్ ,దరువుల శంకర్, రాజీ ఉపసర్పంచ్ నరేష్లు నివాళులర్పించారు, చుక్కాపూర్‌పూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ దాసరి యాదయ్య అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. నివాళులర్పించారు

**జిల్లేడు చౌదరిగూడలో**

**జిల్లేడు చౌదరిగూడ,ఏప్రిల్14, ప్రభాతవార్త:** జిల్లేడు చౌదరి గూడెం మండల కేంద్రంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి వేడుకల్లో టిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలోజిల్లేడు చౌదరిగుడా మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు.

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో**

డాక్టర్‌బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లిరాజు. మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు వడ్డే వెంకటరాములు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ ఆఫీస్,బాబురావు, దిమగణేష్, బిజెపి మండల అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్‌లో..**

**మేడ్చల్, ఏప్రిల్ 14. ప్రభాతవార్త** : మేడ్చల్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు శైలజాహరినాథ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఈ సందర్భంగా పలువురు నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, ప్రేమ్ దాస్, శ్రీనివాస్ గౌడ్, రాజు,



మేడ్చల్ పట్టణంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బిజెపి నేతలు

హేమలతారెడ్డి, లక్ష్మణ్, వంశీధర్‌రెడ్డి, మహేష్, బాబు రాజు, హరిబాబురెడ్డి, రతన్ రాథోడ్, కేశవరెడ్డి, పుష్పారెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు. అదే విదంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని అంబేద్కర్ విగ్రహనికి బిజెపి రాష్ట్ర నాయకుడు విక్రంరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, నాయకులు శ్రీనివాస్, కిషన్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట, డబిల్‌పూర్, సోమారం, రావల్‌కోల్, నూతన్‌కల్, రాయిలాపూర్, గౌడవెల్లి, పూడూర్, మునీరాబాద్ తదితర గ్రామాల్లో నాయకులు జగన్‌గౌడ్, పోచయ్య, పుష్పారెడ్డి, మహేష్, వెంకటేష్, సత్యనారాయణ తదితరులు అంబేద్కర్ విగ్రహనికి ఘననివాళులర్పించారు.

**మేడ్చల్, ఏప్రిల్ 14. ప్రభాతవార్త** : మేడ్చల్ పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఆయా పార్టీ నేతలు, ప్రజా సంఘాల సభ్యులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జాతీయ రహదారి పక్కన గల అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ ఎంపీపీ వెంకటేష్ ముదిరాజ్, నాయకులు వీరభద్రారెడ్డి, దర్శన్, రవీందర్, సందీప్ గౌడ్, శైలేందర్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.
అదే విదంగా కాంగ్రెస్ మేడ్చల్ నియోజకర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, ఎక్సైజ్ ప్రైసెస్ మెంబర్ నవీన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు మణికంఠ, చాపరాజు, నాయకులు సత్యనారాయణ, శంకర్, సంతోష్ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, రాజశేఖర్‌రెడ్డి, నరేందర్, లింగం తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ జాతీయ అవార్డు, దళితరత్న అవార్డు గ్రహీత ఎల్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో అంబేద్కర్‌కు నివాళి అర్పించి పేదల ఇండ్ల వద్దకు వెళ్లి బిస్కెట్లు, చాక్లెట్లు పంచి కేక్ కట్ చేశారు. అలాగె కొంతమంది భోజనం అందించారు.

**ఘట్‌కేసర్‌లో నేతల నివాళీ..అన్నదానం**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో సోమవారం భారతరత్న అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపల్, పలు గ్రామాల్లో బాబాసాహెబ్ జయంతిని వాడవాడలా జరుపుకున్నారు. పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డిలు అంబేద్కర్‌కు నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఘట్‌కేసర్‌లో ఆయన జయంతి సందర్భంగా అంబేద ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వాసవీటవర్స్ వద్ద, అంబేద్కర్ భవన్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్, ఎదులాబాద్, అవుషాపూర్, అంకుశాపూర్ తదితర చోట్ల అంబేద్కర్ జయంతిని జరిపారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన జయంతిలో బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, వేముల సంజీవగౌడ్, పోతబత్తిని స్టీవెన్, మాజీ ఎంపిటీసిలు మేకల నర్సింగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, మంకం రవి, కందుల కుమార్, కప్పరగళ్ల కరుణాకర్, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, సొసైటీ డైరక్టరు రేసు లక్ష్మారెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ఎంఆర్‌పిఎస్ నేత మీసాల మల్లేశ్, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, పిసిసి మాజీ కార్యదర్శి కట్టా జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు నాగుపల్లి రమేశ్, కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు, డీసీసీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, పీబీఐ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, బర్ల దేవేందర్, సల్లూరి నర్సింగ్‌రావు,



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, వజ్రేశ్‌యాదవ్, సుధీర్‌రెడ్డి, నాయకులు

మీసాల సుధాకర్‌రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు పల్లె మధుసూధన్‌గౌడ్, సగ్గు మోహన్‌రావు, బద్దం జగన్మోహన్‌రెడ్డి, కడప ఈశ్వర్, మంగు శ్రీనివాస్‌రావు, బచ్చు ప్రమోద్‌గుప్త, బచ్చు నగేశ్‌గుప్త, ఫారూఖ్, పసులాది చంద్రశేఖర్, చందుపట్ల లక్ష్మారెడ్డి, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, మోత్కుపల్లి శ్రీనివాస్, పి.మల్లిఖార్జున్‌రాజు, బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, పల్లె విజయ్‌గౌడ్, వరికుప్పల లింగస్వామి, ఎండి.సిరాజ్, మహేశ్వరీ నరసింహ్మా, వీరేశం, శ్రీధర్, మమతశర్మ, అంజనేయులుగౌడ్, బాల్‌రాజ్, అభిమన్యు, మాధవి, సుదర్శణ్ తదితరులు పాల్గొన్నారు.

**రాజ్యాంగ నిర్మాతకు ఘననివాళులు..**

**కొత్తూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**
భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ దేశానికి చూపిన మార్గం అనుసరిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌లో కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సాహ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్‌తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....భారతదేశం వంటి ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామిక దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి డా.అంబేద్కర్. ఆయన తపనతో బడుగు, బలహీన వర్గాలకు వెలుగు వచ్చింది.
ప్రపంచం గర్వించదగిన మేధావి అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ చంద్రకళరాజేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఏనుగు జనార్దన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాజేందర్‌గౌడ్, నరసింహగౌడ్, కోస్గి యాదయ్య, చింతకింది నరసింహ, రణదీర్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, నాగరాజుగౌడ్, రాజేందర్, నరసింహ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఉన్నారు.

# నిరుపేదల ఆర్థిక సుస్థిరతకే స్వేరోస్ కృషి

**భయం అనే దిష్టి బొమ్మను ఉప్పల వెంకటేష్‌తో కలిసి దహనంచేసినఆర్‌ఎస్‌ప్రవీణ్‌కుమార్,స్వేరోస్ నాయకులు**

**తలకొండపల్లిఏప్రిల్14,ప్రభాతవార్త;** రాష్ట్రంలోని నిరుపేద దళిత బహుజన వర్గాలకు చెందిన వారు ఆర్థికంగా బలపడేందుకువారిలో ఆత్మస్థైర్యం నింపేందుకుస్వేరోస్‌కృషి చేస్తుందని స్వేరోస్ వ్యవ స్థాపకులు సుప్రీంఅధినేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు.

ఆదివారం రాత్రి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలకేంద్రంలోస్వేరోస్‌ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భీమ్ దీక్ష ముగింపు కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి స్వేరోస్‌సుప్రీమ్ అధినేత ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్, తోపాటుఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్,కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి అధిక మంది స్వేరోస్ హాజరైనారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో స్వేరోస్ ఆధ్వర్యంలో నెట్వర్క్ నిర్వహిస్తున్నావ ని, స్వచ్ఛందంగా ఎవరికి వేతనాలు ఇవ్వకుండా స్వేరోస్ ఆధ్వర్యంలో ప్రతిఒక్కరూ పనిచేస్తుండడం అభినంద నీయమన్నారు.

ఈ స్వేరోస్ ఆధ్వర్యంలో దేశంలోని దళిత బహుజనుల మహనీయుల జీవిత చరిత్రల ఆధారంగా ప్రతి ఒక్కరూ



స్వేరోస్ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ముందుకెళ్లే విధంగా జ్ఞానాన్ని సంపాదించుకోవాలని, వాటి ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు వీలు కలుగుతున్నట్లు ఆయన తెలిపారు.

వ్యక్తి తమలో ఉన్న భయాన్ని పారదోలి తమ నైపుణ్యాలను వెలికి తీసుకొని ముందుకెళ్లాలని, భయం అనే భూతం నుండి బయటపడేందుకు ప్రతిఒక్కరు జ్ఞానం ద్వారా భయాన్ని పారదోలెందుకు కృషిచేయాలన్నారు. ఎక్కడో నిరుపేద దళిత కుటుంబ లలో ఎవరికి తెలియని మారు మూల తండాలో సైతం ఉన్న విద్యార్థిని విద్యార్థులు స్వేరోస్ ధార ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు మార్గం సుగమం అయిందని, వీటన్నిటికీ కారణం జ్ఞానాన్ని సంపాదించడమే అంతిమ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు.

ఈస్వేరోస్ రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించ ందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన తల కొండపల్లి మాజీ జెడ్పిటిసి, మిషన్ భగీరథ మాజీరాష్ట్రవైస్‌చైర్మన్ ఉప్పల వెంకటేష్ సైతం మన నిర్ణయించిన లక్ష్యాలమేరకు పనిచేసి మనందరికీ ఆదర్శంగానిలిచాడని,మనం కూడా వ్యాపార రంగాల్లో కని నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,ఈరోజు చీప్ కన్వీనర్ మామిడాల ప్రవీణ్, తలకొండపల్లి మండల నాయకులు బండగల చందు, టిఆర్ఎస్‌మండలఅధ్యక్షులు కుమ్మరి శంకర్, బండగల చందు అధ్యక్షులు మైలారం జగన్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ నాగేష్,, జిల్లా అధ్యక్షులు దిద్దుల శివకుమార్, మాజీ సర్పంచులు పెరుమాళ్ లలిత జోతయ్య, యాదయ్య, శంకర్ నాయక్, దళిత నాయకులు దరువుల శంకర్, శ్రీను, రమేష్ ,యాదయ్య ,లింగం, పెరుమల సురేష్, కొప్పు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు

**ఘట్‌కేసర్ రూరల్ ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువ లేనివని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజీగూడ, శ్రీలక్ష్మి నర్సింహ్మా స్వామికాలనీ, రాజీవ్ గృహ కల్పకాలనీలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను నిర్వహించారు.

మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈకార్యక్రమంలో మాజీ వైఎస్ చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచులు గాంధారి లక్ష్మినారాయణ, బాలగౌని చిన్న నర్సింహ్మాగౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు బైరా ఐలయ్య, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కెఎం.రెడ్డి, జితేందర్‌నాయక్, కృష్ణమూర్తి, శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, సుధాకర్‌నాయక్, మురళీ, శ్రీధర్‌గౌడ్, సంతోష్‌నాయక్, రాఘవేందర్‌రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, ప్రశాంత్, విజయ్‌గౌడ్, తిలక్‌నాయక్, గాంధారి అశోక్, సహదేవ్, అక్షయ్, సుబాష్ యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



అయ్యప్పస్వామి విష్ణు పూజల్లో పాల్గొన్న భక్తులు

**కొడంగల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
కొడంగల్ పట్టణ శివారులోని అయ్యప్పస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక విష్ణుపూజలు నిర్వహించారు. అయ్యస్వామి పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం ఆలయంలో విష్ణుపూజలు నిర్వహించారు. అయ్యభక్తులు ఉమాపతిగౌడ్, బుక్క రాజు, రామకృష్ణారెడ్డి, టి.గోపాల్, కానుకుర్తి నర్సిరెడ్డి, ఎటిగడ్డ నర్సింహ, మోహన్‌బాబు, జోగి, కానుకుర్తి రమేష్, రాంనరేష్(రాకేష్), పృధ్వీరాజ్ తదితరులు ఆలయంలో నిర్వహించిన విష్ణుపూజలో పాల్గొన్నారు. స్వామివారి ప్రత్యేక పూజల అనంతరం నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అంబేద్కర్ ఒక చరిత్రకారుడు

**అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రముఖుల నివాళి**



సిడి తండాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**నందిగామ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక చరిత్రకారుడు, అపారమేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, అందరివాడని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా సోమవారం నందిగామ మండలకేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిడితాండ, వీర్లపల్లి, మామిడిపల్లి, చేగూరు, సంఘీగూడ, ఈదులపల్లి, గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈవేడుకల్లో నాయకులు జిల్లెల్ల రామ్‌రెడ్డి, కొమ్ము కృష్ణ, కుమార్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, డైరెక్టర్ నర్సింలు, ఏకుల వెంకటయ్య, ధార లింగయ్య, ప్రబ్బయ్య, అంజయ్య, కరుణాకర్, బొమ్మగల నర్సింలు, సదర్ ఉత్సవకమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీను యాదవ్‌లు పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో....అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన వారిలో మాజీ జడ్పివైస్ ఈట గణేష్, మాజీ సర్పంచ్‌లు జిల్లెల్ల వెంకటరెడ్డి, రామన్న, మాజీ ఉపసర్పంచ్ జనార్దన్‌రెడ్డి, కొమ్ము వెంకటయ్య, కోర్ల నరసింహులు తదితరులు ఉన్నారు. సిడితండాలో, అంబేద్కర్‌కు నివాళులర్పించినవారిలో కార్యదర్శి రవీందర్, మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్, నాయకులు, తులసిరామ్, కిషన్‌నాయక్, ల్నిబియా, విజయనాయక్, రూప్‌సింగ్, పి.శ్రీనునాయక్, గణేష్, లక్ష్మణ్ నాయక్, సోమ్లానాయక్, ఎం.రవీందర్, రమేష్, తదితరులు ఉన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో...**
డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిలు పట్టణ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధికి అలుపెరగని పోరాటం చేసిన సంఘసంస్కర్త అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కోరమోని హరిభూషణ్, మనోహర్‌రెడ్డి, వంశీకృష్ణ, యెంకనోల్ల వెంకటేష్, ప్రశాంత్, చెట్ల వెంకటేష్, మల్చలం మురళీ, విఠ్యాల నర్సింలు, గంగపూరి సురేష్, బోయ కుర్మయ్య, శ్రీనివాస్‌చారి, ఇస్నాతి శ్రీనివాస్, హరీష్, రమణ, జంబుల నర్సింహ్మా, రంగన్న గౌడ్, బి.మల్లేష్, శ్రీరామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



అంబేద్కర్‌విగ్రహానికి నివాళి అర్పించిన తహసీల్దార్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, పలువురు నాయకులు

**శామీర్‌పేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
మూడుచింతలపల్లి మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించారు. సోమవారం ఎంసిపల్లి మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగ నిర్వహించారు. అంబేద్కర్ సేవలను పలువురు అధికారులు, నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకంరెడ్డి, గ్రామ మాజీసర్పంచులు జామ్ రవి, కె.మధుసూదన్‌రెడ్డి, బాల్‌రాజ్, కృపాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు వి.లక్ష్మారెడ్డి, వెంకటరమణారెడ్డి, ఎ.మురళిగౌడ్, మాజీవార్డుసభ్యులు వేణుగోపాల్‌రావు, రాజేంద్రప్రసాదగౌడ్, బి.యాదగిరి, వెంకటేశ్, మాజీ ఎంపిటిసి పి.నాగరాజు, నాయకులు భూపాల్‌రెడ్డి, జె.నర్సింలు, జి.గణేశ్‌బాబు, అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు రమేశ్,ఉపాధ్యక్షులు బాబు, మాజీ అధ్యక్షులు బి.సురేశ్, నాయకులు ఇరుమయ్య, కొత్తబాబు, కె.విజయ్, దళితసంఘం,అంబేద్కర్ సంఘం యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ మాజీ డైరక్టర్ సత్తిరెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ అన్నోజీగూడ సంస్కృతిటౌన్‌షిప్ వంతెనవద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఘట్‌కేసర్ రైతుసేవా సహకారసంఘం మాజీ డైరక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి ప్రారంభించారు. స్వర్గీయ బోయపల్లి నర్సమ్మ సత్తిరెడ్డిల జ్ఞాపకార్థం సహకారసంఘం మాజీ వైఎస్‌చైర్మన్ బోయపల్లి మల్లారెడ్డిసౌజన్యంతో ఇక్కడ చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ప్రతివేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నోచారం మున్సిపల్ మాజీచైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు నానవత్ జితేందర్‌నాయక్, కెఎం.రెడ్డి, కృష్ణమూర్తి, అల్వాల సంతోష్‌గౌడ్, నల్లవెల్లి మురళీ, శ్రీధర్‌గౌడ్, లక్ష్మణ్‌యాదవ్, రాఘవేందర్‌రెడ్డి, సంతోష్‌నాయక్, తిలక్‌నాయక్, వేణుమాధవ్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**-రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి**
**-జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి**



అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి,మాజీఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నూతనంగా ఆవిష్కరించిన అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి వేడుకల్లో పాల్గొన్నారు. అంతకుముందు అంబేద్కర్‌చౌరస్తాలో నూతనంగా ఏర్పాటుచేసిన 12అడుగుల అంబేద్కర్‌విగ్రహాన్ని స్థానిక తహసీల్దార్ విజయ్‌కుమార్, సిఐ శ్రీధర్‌రెడ్డిలు ఆవిష్కరించారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో గురునాథ్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే నేడు అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధప్రజాసంఘాలు, అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, మాజీ ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్, పిసిసిసభ్యులు ఎండి. యుసుఫ్, మాజీ మున్సిపల్‌చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్‌చైరమ్మన్ ఉషారాణి, పిఏసిఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, యువజన కాంగ్రెస్ జాతీయ కోర్డినేటర్ కృష్ణంరాజు, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, సీనియర్ నాయకులు సోమశేఖర్, మాజీ సర్పంచ్ రమేష్ బాబు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, యు.రమేష్‌బాబు, డివిఎంసి మెంబర్ దస్తప్ప, జూనియర్ కృష్ణంరాజు, ఆనంద్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఆర్.మధుసూదన్‌యాదవ్, కోట్ల మహిపాల్‌లతోపాటు వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు బుస్స చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

**కొడంగల్ మండల పరిధిలో...**
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మండలపరిధిలోని అన్నిగ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మండల పరిధిలోని పెద్దనందిగామలో మాజీసర్పంచ్ సంజీవ్‌రెడ్డి, పర్సాపూర్‌లో మాజీసర్పంచ్ సయ్యద్ అంజద్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే మండలపరిధిలోని రుద్రారం, అంగడిరైచూర్, రావులపల్లి, కస్తూర్‌పల్లి తదితరగ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి,చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధయువజనసంఘాల నాయకులు, పార్టీలనాయకులు పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శపురుషుడు అంబేద్కర్

**-వేడుకల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి**



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
మన దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఆదర్శపురుషుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలువురు నేతలు అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం తాండూరులో ఘనంగానిర్వహించారు. పట్టణంలో వివిధపార్టీలనాయకులు, ప్రజాసంఘాలనేతలు తదితరులు పట్టణబస్టాండ్ సమీపంలోని అంబేద్కర్‌విగ్రహంతోపాటు, మున్సిపల్‌పరిధిలోని పాతతాండూరు అంబేద్కర్‌పార్కులోని అంబేద్కర్ విగ్రహానికి వేరువేరుగా నివాళులు అర్పించారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, దళితసంఘాలనాయకులు, వివిదపార్టీ నేతలతోకలిసి అంబేద్కర్‌విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సిపిఐపార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి విజయలక్ష్మిపండిత్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌విగ్రహానికి నివాళులర్పించారు. బిసిసంఘం జాతీయకార్యవర్గసభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ నేతృత్వంలో అంబేద్కర్‌విగ్రహానికి నివాళులర్పించారు. వివిధ కులసంఘాలు, ప్రజాసంఘాల నేతలు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

## రక్తదానం చేసి ప్రాణపాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకోవాలి

**-ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**

**చిక్కడపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు రక్తదానంచేసి ప్రాణపాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకోవాలని శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సోమవారం గాంధీనగర్‌లోని విష్ణు ఐఏఎస్ అకాడమీ అధినేత విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం బాధ్యతగా భావించాలని తెలిపారు. ఈ శిబిరంలో ఇటీవల గ్రూప్ వన్ పరీక్షలలో ర్యాంకులు సాధించిన వారు కూడా వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నరసయ్య, నరేష్, దొరబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అకాడెమీ డైరెక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఈరోజు ఈశిబిరం ఏర్పాటుద్వారా ఎంతోమందికి ప్రాణదానంచేసిన వారమవుతామని, ఇది అంబేద్కర్‌కి మనం ఇచ్చే అసలైన నివాళి ఇదే అని తెలిపారు.

## రామ్‌నగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**చిక్కడపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
అంబేద్కర్ జయంతిని సోమవారం రామ్‌నగర్ డివిజన్‌లోని అంబేద్కర్ నగర్‌లో ఘనంగా నిరాహించారు. స్థానిక బస్తీనేతలు సత్యనారాయణ,అరుణ్, ఎర్రం శేఖర్,లలిత,మహేందర్ బృందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్




మేడ్చల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మేడ్చల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
దేశప్రజలకు భారతరాజ్యాంగమే రక్ష అని టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్‌యాదవ్ అన్నారు. పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు ఉమ్మడి మేడ్చల్ మండలంలో సోమవారం జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని గాంధీవిగ్రహంనుండి అంబేద్కర్‌విగ్రహంవరకు ర్యాలీనిర్వరహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, ఎక్సైజ్ ప్రైసెస్ మెంబర్ నవీన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, మాజీకౌన్సిలర్లు మణికంఠ, కౌడె మహేష్, స్వామియాదవ్, చాపరాజు, దేవ, నాయకులు మహేష్‌కుమార్‌గౌడ్, వర్ధారెడ్డి, మల్లేష్‌గౌడ్, సంజీవరావు,సంజీవరెడ్డి,శేఖర్‌గౌడ్,సత్యనారాయణ,ప్రకాశ్‌రెడ్డి, బిపిటి రాజు,శంకర్, సంతోష్‌గౌడ్, వెంకటేష్‌ముదిరాజ్, లక్ష్మణ్‌రావు,నాగభూషణం, ప్రేమలత, నరేందర్,లింగం, ఆనంద్, విజయ్‌రావు తదితరులు పాలొన్నారు.

## అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం

**-చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం**



అంబేద్కర్ విగ్రహనికి నివాళులర్పిస్తున్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్

**చేవెళ్ల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్‌రత్నం అన్నారు. బుధవారం చేవెళ్లమండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహనికి నివాళులర్పించారు.కార్యక్రమంలో మండలబిజెపి అధ్యక్షుడు అత్తెల్లి ఆనంతరెడ్డి, సీనియర్‌నాయకులు డా. మల్గారి వైభవ్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, శర్వలింగం,కుంచంశ్రీనివాస్,మాణిక్యరెడ్డి,అడెట్లశ్రీను, వెంకటేష్,శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి,అశోక్,పత్తిసత్యనారాయణ,క్రిష్ణాగౌడ్,వెంకట్‌రాంరెడ్డి,జైశంకర్,పీసరిశ్రీకాంత్‌రెడ్డి,ప్రవీణ్‌రెడ్డి,బూరాన్‌వితలయ్య,మధుసూదన్‌రెడ్డి,బాల్‌రెడ్డి,అభిషేక్‌రెడ్డి,నితిష్‌రెడ్డి,ప్రకాష్,క్రిష్ణారెడ్డి,శ్రీనివాస్,కల్లెంలమహేందర్,యాదయ్య, జైసింహరెడ్డి, హర్షిత్, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఆలూరు గ్రామానికిచెందిన పరిగిరవి, చన్‌వల్లి శ్రీనివాస్, మధుమోహన్‌రెడ్డి, కుమ్మరి క్రిష్ణా, కొండవల్లి ఆంజనేయులు, పరిగి మాణిక్యం, సారా వెంకటేష్‌లు బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామాచేసి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.

# బహుజనులంతా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-మార్షల్ దిగంబర్ కాంబ్లె**



జ్ఞాన సభలో అభివాదం చేస్తున్న నాయకులు

యాచారం,ఏప్రిల్ 14, ప్రభాతవార్త:
బహుజనులంతా సమాజంలో సమానత్వం సాధిస్తూ విద్యా ఉద్యోగం ఆర్థిక అభివృద్ధి చెందినప్పుడే అంబేద్కర్ ఆశయాలు నెరవేరుతాయని సమత సైనిక్ దళ్ జాతీయ కన్వీనర్ మార్షల్ దిగంబర్ కాంబ్లె అన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జ్ఞాన సభ యూత్ సిల్వర్ జూబ్లీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వైభవంగా యూత్ అధ్యక్షులు మరాటి వివేక్ అధ్యక్షతన కమిటీ సంఘం సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దిగంబర్ కాంబ్లె, రేంజర్ల రాజేష్, స్థానిక నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీపీ కొప్పు సుకన్య భాష, చంద్రశేఖర్ రెడ్డి,వర్త్యావత్ రాజు నాయక్, రాయికంటి విజయ్ కుమార్,డాక్టర్ చిక్కుడు గుండాలు హాజరైనారు.ఈ సందర్భం గా ముఖ్య అతిథులు మార్షల్ దిగంబర్ కాంబ్లే మాట్లాడుతూ.. అనగారిన వర్గాల ప్రజలు సామాజిక ఆర్థిక స్వేచ్ఛ సమానత్వం తో ప్రతి ఒక్కరు జీవించాలని అనుక్షణం తపించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అందుకే భారతదేశంలో ఉన్న అనేక షెడ్యూల్డ్ కులాలను ఒకే జాబితాలో చేర్చి అందరితో సమానంగా జీవించేలా సమాన హక్కులు కల్పించారు అని అన్నారు. అంబేద్కర్ స్వగ్రామమైన అంబవాడలో మొదలైన కుల వివక్షకు చమరగీతం పాడాలని నిర్ణయించుకుని అనేక ఉన్నత విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించి అపారమైన జ్ఞానాన్ని అభ్యసించి సాధించారన్నారు. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా అవసరమైతే రాజ్యాంగాన్ని మార్చే కుట్రకు కొన్ని వర్గాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అంబేద్కర్ కేవలం కొన్ని వర్గాలకు చెందిన వ్యక్తిగా చిత్రీకరించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు అంబేద్కర్ యొక్క స్ఫూర్తిని తన జాతుల కొరకు తను చేసిన కృషిని రాజ్యాంగం యొక్క ప్రఖ్యాతను తరతారాలకు అందించే లక్ష్యంగా అంబేద్కర్ యొక్క భావజాల వ్యాప్తికి మేము చేసే ప్రయత్నం అంబేద్కర్ జ్ఞాన సభ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. 27 సంవత్సరాల క్రితం నంది వనపర్తి గ్రామంలోని వెనుకబడిన వర్గాలను చైతన్య పరచాలన్న ఉద్దేశంతో అంబేద్కర్ యొక్క భావజాల భవిష్యత్ తరాలను భాగస్వాములు చేస్తూ సమాజం పట్ల సేవా భావాన్ని కలిగి ఉండేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నటువంటి జై భీమ్ ఎడ్యుకేట్ యూత్ అసోసియేషన్ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలగజేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గోరేటి (గొంతుక) రమేష్ కళాబృందం సభలో అద్భుతమైన పాటలతో మైమరిపించారు. జ్ఞానం సమానత్వం సమసమాజ నిర్మాణం కోసం చేయాల్సిన పనులన్నీ పాటల రూపంలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ వ్యవస్థాపకులు ఉపాధ్యాయులు మరాటి యాదయ్య,తాళ్లపల్లి రవికుమార్ లకమల్ల మారయ్య, హనుమండ్ల కృష్ణ, భర్తాకి జగన్నాథం, బండి మహేష్, ఉపాధ్యాయుల భూపతి దాసు,జై భీమ్ యూత్ సభ్యులు కాలే యాదయ్య, సీనియర్ జర్నలిస్టు మరాటి రవి, భూపతి నాగరాజు, మరాటి గణేష్, పంబాల యాదయ్య, భూపతి గౌతమ్ , బండి అలెగ్జాండర్ ,తెలగమల్ల ప్రశాంత్, గుండె రాఘవేందర్, భూపతి రాములు, మహిళలు భూపతి సువర్ణ, అనిత, ఉమారాణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీరుస్తున్న చలివేంద్రాలు

**-చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో కాంగ్రెస్ యువ నాయకుడు మంగ మధు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఎండలనుండి ప్రజలకు ఉపశమనంకలిగించేందుకు చలివేంద్రాలను ఏర్పాటుచేయడం మంచివిషయమని అన్నారు. కుండల ద్వారా అందించే చల్లటినీరు శరీరంలోని ఉష్ణోగ్రతలు సమతాస్థితిలో ఉండేలా, వడదెబ్బనుంచి రక్షణపొందేలా ఉపయోగపడతాయని, ఎండలు మండుతున్న తరుణంలో ప్రయాణికులకు, వాహనదారులకు చలివేంద్రాల చల్లటినీటిని అందించడం అభినందనీయమని అన్నారు. ఈసందర్భంగా చలివేంద్రం నిర్వాహకుడు మంగ మధును ఎమ్మెల్యే శంకర్ అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, కొంకళ్ల చెన్నయ్య, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, మురళీ మోహన్, తుపాకుల శేఖర్, బాలరాజ్‌గౌడ్, ముబారక్ అలీ, దంగు శ్రీనివాస్‌యాదవ్, మన్నె రవి, నీరటి వాసు, బూర్గుల గంగాధర్, నర్సింగ్‌రాజ్, జగదీష్, ప్రదీప్, సత్తయ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలి

**-మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి**



అంబేద్కర్‌విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

**పూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని మాజీ ఎమ్మెల్యే కె.మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ 134వ జయంతిసందర్భంగా సోమవారం పూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం ప్రపంచదేశాల రాజ్యాంగాలను అధ్యాయనంచేసిన అంబేద్కర్ కులమతాలకు అతీతంగా, ధనిక, పేదవర్గాలకు సమన్యాయం చేకూర్చాలన్న సదుద్దేశంతో తరతరాలకు ఉపయోగపడే విధంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించడంలో కీలకపాత్రపోషించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మండల పరిషత్తు మాజీ అధ్యక్షుడు పూడుగుర్తి మల్లేశం, అంబేద్కర్ జాతీయ సేవారత్న అవార్డుగ్రహీత, మండల స.హ.చట్టం కన్వీనర్ దేవనోనిగూడెం వెంకటయ్య, యు.బుచ్చన్నయాదవ్, మాజీ ఉపసర్పంచ్ టి.రాజేందర్, బిఆర్ఎస్ మండలపార్టీనాయకులు సతీష్‌పంతులు, రాయిస్‌ఖాన్, నర్సింలుగౌడ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని అంగడిచిట్టంపల్లి,పూడూరు,మంచన్‌పల్లి,కండ్లపల్లి,కంకల్,చింతల్‌పల్లి,కద్మూరు,చెన్‌గోముల్,పెద్దఉమ్మెంతాల్, తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు ఆయాగ్రామాలకుచెందిన నాయకులు పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు.

## ఆరాధ్యుడు అంబేద్కర్

**-ఎమ్మెల్యే కాలె యాదయ్య**



చించల్‌పేటలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య తదితరులు

**నవాబుపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
భారతరాజ్యాంగ నిర్మాత దళితుల ఆశాజ్యోతి దీనబాంధవుడు బాబాసాహెబ్ అంబేద్కరని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఉద్ఘాటించారు. సోమవారం మండలంలోని ఆయాగ్రామాల్లో అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా ఆయన స్వగ్రామం చించల్‌పేటలో, మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలోపాల్గొని ఘననివాళి అర్పించారు. అనంతరం మండలకేంద్రంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అణగారినవర్గాలకు ప్రత్యక్షదైవంగా అంబేద్కర్ చిరస్మరణీయుడని కొనియాడారు. ఆయనే లేకుంటే నేడు కోట్లాదిమంది దళితులకు జీవితమేలేదని అన్నారు. అంతటి మహానుభావుని జయంతిలో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ జయరాం, ఎంపిడివో అనురాధ, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ భీంభరత్, మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, తదితర నాయకులు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి తదితర నాయకులు, బిజెపి మండల అధ్యక్షుడు చంద్రకాంత్, గాలయ్య, తదితరులు, అంబేద్కర్ మండల యువజనసంఘం అధ్యక్షుడు ఆనందం, దళితనాయకులు మహావీర్‌బందెయ్య, శివరాజు, శ్యామయ్య, పరమానందం, రత్నం, జాన్, రాంచంద్రయ్య, జామ చంద్రం, బద్రి, ప్రభాకర్, చించల్‌పేటలో సురేందర్, బాలరాజు, అర్కతలలో మాజీ సర్పంచ్ రాములు, అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం, ఆయా గ్రామాల్లో దళిత నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

**-శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**

**శామీర్‌పేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**
శామీర్‌పేట ఫైర్‌స్టేషన్ (తుర్కపల్లి) ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం ప్రారంభమైనాయి. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫైర్‌డిపార్ట్‌మెంట్ వారు అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ ఆవిష్కరించారు. స్టేషన్‌ఫైర్‌ఆఫీసర్ ఎన్.వెంకటరమణరెడ్డి, ఫైర్‌సిబ్బంది, పోలీస్ ఎస్‌ఐలు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు. శామీర్‌పేట ఫైర్‌స్టేషన్(తుర్కపల్లి)లో అగ్నిమాపకవారోత్సవాలను పురస్కరించుకుని స్టేషన్‌ఫైర్ ఆఫీసర్ వెంకటరమణరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈవారోత్సవాలను ప్రారంభించినట్లు ఆయన వివరించారు. 14న వారోత్సవాల ప్రారంభమైనట్లు, ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది స్మారక ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో అగ్నిమాపకశాఖ చేసే త్యాగాలు, సేవలు,ప్రజాభద్రతకోసం నిబద్ధతకు నివాళి అర్పిస్తుందన్నారు. అగ్ని భద్రతా పోస్టర్‌ను శామీర్‌పేట పిఎస్ సిఐ శ్రీనాథ్ ఆవిష్కరించటం జరిగిందని ఆయన వివరించారు. అగ్నిమాపక వారోత్సవాలు ఈ నెల 14నుంచి 20వతేదీ వరకు కొనసాగుతాయని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వెంకటరమణరెడ్డి తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల ద్వారా ప్రజలలో అగ్నిభద్రత, ప్రమాదనివారణ, ఫైర్‌డిపార్ట్‌మెంట్ సేవల గురించి అవగాహన తమ లక్ష్యమని ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ ఎన్.వెంకటరమణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట పిఎస్ ఎస్‌ఐ హారిక, పోలీస్ సిబ్బంది, ఫైర్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.